బాధితులకు అండగా ఉంటాం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

దుద్దెడలో ప్రమాద బీమా చెక్‌ను అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక (కుకునూరుపల్లి), డిసెంబర్ 13 : బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త మల్లం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ యువజన విభాగం నాయకుడు ఆరేళ్ల అఖిల్‌గౌడ్‌ను, పితృవియోగం చెందిన దుద్దెడ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జనగామ హరికిషన్‌గౌడ్‌ను పరామర్శించారు. మండలంలోని మర్పడగలో గున్నాల మల్లేశం వాళ్ల నానమ్మ ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు మండల మాజీ కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, దుద్దెడ మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, నాయకులు ఎల్లం, గొనె శ్రీనివాస్, రాజిరెడ్డి, బొద్దుల తిరుపతి, చెల్లపురం కనకయ్య, అంబటి మల్ల య్య, మల్లికార్జున్, దర్గా సాయి, మల్లేశం, చిలుముల శ్రీనివాస్, చిలుముల శ్రీరాములు, యాదగిరి, కొల ప్రసాద్, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, రాములు, భాను, గణేశ్ తదితరులు ఉన్నారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

వర్గల్,డిసెంబర్13: టీజీఐఐసీలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భూనిర్వాసితులు తల పెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. న్యాయంచేసే వరకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు.

మహాపడిపూజలో..

వర్గల్ మండలంలోని గౌరారం వద్దగల అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

180 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

వడ్డేపల్లిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

రాయపోల్, డిసెంబర్ 13 : పేదలకు చెందాల్సిన బియ్యం రైస్‌మిల్లులకు చేరుకోవడంతో పాటు గుట్టుచప్పుడు కాకుండా వాటిని రీసైక్లింగ్ చేసి పక్కదారి పట్టిస్తున్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులోని వీరభద్ర రైస్ మిల్లులో శుక్రవారం సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేయగా 180 క్వింటాళ్ల రేషన్ బియ్యం పక్కదారి పట్టించేందుకు సిద్ధంగా ఉండడంతో వాటిని పట్టుకొని జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం అందించారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని దౌల్తాబాద్ ఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. దాడుల్లో ఎసీఎస్‌వో సాయి రవి, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిద్దిపేట జిల్లా డీఎస్‌వో తనూజ హెచ్చరించారు.

‘మల్లన్న’ ఆలయ హుండీ లెక్కింపు

చేర్యాల, డిసెంబర్ 13 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి హుండీలను శుక్రవారం ఆలయంలో లెక్కింపులు జరిపారు. 73 రోజుల్లో స్వామి వారి హుండీ రూ. 81,68,044 వచ్చింది. ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో ఏ. బాలజీ ఆధ్వర్యంలో సిద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో విశ్వనాథశర్మ పర్యవేక్షణలో కొమురవెల్లి ఎస్సై రాజు బందోబస్తు మధ్య లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 24 హుండీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బంది, హైదరాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాకు చెందిన శివరామకృష్ణ భవన మండలి సేవా సమితి సభ్యులు లెక్కింపులు జరిపారు. ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్,ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రశ్నించాలి

ధర్మారంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న డీబీఎఫ్ శంకర్

మిరుదొడ్డి, డిసెంబర్ 13 : ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దళితబంధు పథకం స్థానంలో అభయహస్తం పేరుతో రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఇస్తామని చెప్పి నేటికి ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ (డీబీఎఫ్) కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ అన్నారు. శుక్రవారం ధర్మారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలకు ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ పై చర్చిస్తామని తెలిపారు.

నూతన విద్యార్థి కమిటీల నియామకం

సిద్దిపేట కమాన్, డిసెంబర్ 13 : సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థి కమిటీలను బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. బాలుర కమిటీ అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షుడిగా విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా హరీశ్‌తో పాటు 13 మందికి కమిటీ, బాలికల కమిటీ అధ్యక్షురాలిగా ఫాతిమా, ఉపాధ్యక్షురాలుగా తేజశ్రీ, ప్రధాన కార్యదర్శిగా నవ్యతో పాటు 16 మందితో బాలికల కమిటీని ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్వీ చిన్నకోడూరు మండలాధ్యక్షుడు గుజ్జ రాజు, రూరల్ మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్, చిన్నకోడూరు మండల ప్రధాన కార్యదర్శి పడిగ లింగం, ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి పిట్ల రాకేశ్, జానకి, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై సిద్దిపేటలో ఆకస్మిక తనిఖీ

ఆకస్మిక తనిఖీలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట, డిసెంబర్ 13 : సిద్దిపేట పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున ప్లాస్టిక్ వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని విమార్ట్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సింగల్ ప్లాస్టిక్ పేపర్ ప్లేట్స్ గ్లాసులు స్వాధీనం చేసుకొని వీమార్ట్‌కు రూ. 20 వేలు జరిమానా విధించారు. అనంతరం వీమార్ట్ ట్రేడ్ లైసెన్స్ నిబంధనల ప్రకారం ఉందా లేదా అని పరిశీలించారు. కమిషనర్ వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సతీశ్, మాధవి తదితరులు ఉన్నారు.

సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా ఉపేందర్‌గుప్తా

ఉపేందర్‌గుప్తా

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్13 : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తాను కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపేందర్‌గుప్తా రెండేండ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

మత్తుకు బానిసలు కావద్దు

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ధర్మారంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ టూ కే రన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మిరుదొడ్డి, డిసెంబర్ 13 : పల్లెల్లోని యువకులు మత్తులో తూలకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థాపకుడు తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిరుదొడ్డి మండలంలోని ధర్మారంలో టూకే రన్ నిర్వహించారు. రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ అనే కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యథితిగా హాజరై మాట్లాడారు. యాంటీ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం ధర్మారంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గ్రామాల్లో వ్యాప్తిస్తున్న యాంటీ డ్రగ్స్‌పై మాట్లాడి డ్రగ్స్ నిర్మూలకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరుతానని పేర్కొన్నారు. నాయకులు టెలికం బోర్డు సభ్యుడు మల్లేశం, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు దుర్గారెడ్డి, కనుకరెడ్డి, మైసయ్య, అహ్మద్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ లక్ష్యాన్ని సాధించాలి

కలెక్టర్ మనుచౌదరి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్ 14: ఆయిల్ పామ్ లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరేలా పనిచేయాలని కలెక్టర్ మనుచౌదరి జిల్లా ఆయిల్ ఫెడ్, వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో జిల్లా ఆయిల్‌ఫెడ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ అధికారులు అందరూ సమన్వయంతో వంద శాతం పూర్తి లక్ష్యాన్ని చేరే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక, ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్13: ఈ నెల 15,16 తేదీల్లో టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. జిల్లాలో మొత్తం 13714 మంది అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు సిద్దిపేట పట్టణంలో మొత్తం 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష నిర్వహణకు 39 మంది డిపార్టుమెంట్ అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటిండెంట్లు, రూట్ అధికారులు 04,12 మందిఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లను, 576 ఇన్విజిలెటర్లు, 101 మంది బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లను నియమించామన్నారు. అభ్యర్థులు సమయాన్ని ముందే పరీక్ష కేంద్రాలకు వచ్చే లా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

గ్రూప్-2కు పటిష్ట బందోబస్తు

సీపీ డాక్టర్ అనురాధ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డాక్టర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 13 : గ్రూప్-2 రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీస్ అధికారులకు శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో సీపీ డాక్టర్ అనురాధ దిశా నిర్దేశం చేశారు. పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు హాల్‌లోనే ఉండాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పురుషులు 7714, మహిళలు5973 మొత్తం 13714 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. నోడల్ అధికారి డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు

రాయపోల్, డిసెంబర్13 : మండల కేంద్రంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం దౌల్తాబాద్ గౌడసంఘం ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తొగుట సీఐ లతీఫ్ ముఖ్య అతిథిగా హాజరై నేరాల అదుపునకు గౌడ సంఘం తమ వంతు చేయూత నిచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం చాలా సంతోషకరమని తెలిపారు.

పేదింటి వధువుకు పుస్తెమట్టెలు అందజేత

కొమురవెల్లి, డిసెంబర్ 13 : మండలంలోని తపాస్‌పల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన పుట్ట శంకరవ్వ- కైలాసం దంపతుల కుమార్తె వివాహం శుక్రవారం వారి స్వగృహంలో జరిగింది. ఈ వివాహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి హాజరై వధువు మాధవికి పుస్తెమట్టెలు అందజేశారు. బీఆర్ఎస్ యూత్ మాజీ మండలాధ్యక్షుడు పుట్ట కనకరాజు, లకడబోయిన రమేశ్. ములుగు బాబు, కంకణాల కిష్టయ్య, పుట్ట సాయిలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్13: క్రిస్మస్ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా జిల్లాలోని 4 శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ క్రిస్మస్ సంఘాలకు సూచించారు. జిల్లాలోక్రిస్మస్ వేడుకల నిర్వహణపై శుక్రవారం ఐడీసీ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్, పోలీస్‌శాఖల అధికారులు , క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి షేక్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

కూలీలైన విద్యార్థులు

ఇసుక మోస్తున్న వేచరేణి పాఠశాల విద్యార్థులు

చేర్యాల, డిసెంబర్ 13 : మండలంలోని వేచరేణి పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఇసుకను మోసిన ఘటన స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారింది. పాఠశాల ముందు ఉన్న ఇసుక కుప్పను పాఠశాలకు చెందిన విద్యార్థులు పలువురు తట్టలు తీసుకవచ్చి పారతో ఎత్తి తట్టలు తీసుకుపోయి లోపల భద్రపరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇసుక మోస్తున్న దృశ్యాన్ని గ్రామస్తులు వీడియో తీసి మండల కేంద్రంలోని విలేకరులకు పంపించడంతో పాటు వైరల్ చేశారు. పాఠశాల అటెండర్ ఇసుక మోస్తున్న క్రమంలో ఆయన సహాయంగా పలువురు విద్యార్థులు ఇసుక మోసారా లేకా ఎవరైనా ఉపాధ్యాయులు చెబితే ఇసుకను తట్టలో ఎత్తుకువెళ్లి లోపల పోశారా అనే అంశం తేలాల్సి ఉన్నది. విద్యార్థులతో ఇసుక మోయించిన విషయాన్ని పలువురు ఖండించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్

అక్కన్నపేట, డిసెంబర్ 13: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్‌లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోని మండలంలోని గోవర్ధనగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పా ఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాయకులు బత్తుల రఘు, అజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయానికి గ్రానైట్ విరాళం

సిద్దిపేట, డిసెంబర్13 : సిద్దిపేట రూరల్ మండలం పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మహంకాళి అమ్మవారి దేవాలయానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, రెడ్డి సంఘం, పార్టీ నాయకులు హరీశ్ రావును కలిసి కోరారు. ఈ సందర్భంగా దేవాలయానికి అవసరమయ్యే రూ.2 లక్షల విలువ గల గ్రానైట్‌ను అందించారు. మాజీ సర్పంచ్ తిరుపతి, రైతు బంధు మాజీ మండలాధ్యక్షుడు మోహన్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు పంగ ప్రసాద్, మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆలయ కమిటీ, రెడ్డి సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాజే

గ్రానైట్‌తో పెద్దలింగారెడ్డి పల్లి రెడ్డి సంఘం, బీఆర్ఎస్ గ్రామ నాయకులు

శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వొరం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నర్సిరెడ్డి, మల్లయ్య, గుర్రం రాంరెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, ఆరుట్ల వెంకటేశ్వర్లు, కోదాడి శేఖర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపు చూస్తే చర్యలు

దివ్యాంగ చిన్నారులతో జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 13 : దివ్యాంగులను చిన్నచూపు చూస్తే చట్టపరంగా శిక్ష ఉంటుందని జడ్జి స్వాతిరెడ్డి హెచ్చరించారు. సిద్దిపేట అభయజ్యోతి మానసిక దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా అందరికీ జీవించే హక్కు ఉందన్నారు. 14 ఏండ్ల వయస్సు లోపల గల దివ్యాంగులకు వైద్యం, ఉచిత విద్య అందించే స్కీమ్‌లు ఉన్నాయన్నారు. జోజీ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నిర్మలారాణి ఉన్నారు.

ఇంధనాన్ని పొదుపుచేసి భావితరాలకు అందిద్దాం

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 13 : ఇంధనాన్ని పొదుపుగా వాడుకొని భావితరాలకు ఉపయోగపడేందుకు కృషిచేద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాశ్, కో-ఆర్డినేటర్ జాప మల్లారెడ్డి, మోహన్, మహేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేస్తున్న డీటీఎఫ్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్13 : విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి కిష్టయ్య, బాకీ చంద్రభాను డిమాండ్ చేశారు. శుక్రవారం మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, 317జీవోను పూర్తిగా సమీక్షించి, న్యాయం చేయాలన్నారు. మండల బాధ్యులు రాములు, బి. నర్సింహులు, జె. మల్లేశం, సంపత్, రాజశేఖర్, శిరీష, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ధర్మాజీపేట పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం

దుబ్బాక,డిసెంబర్13: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2009-10 (పదో తరగతి) పూర్వ విద్యార్థులు క్రీడా సామగ్రి బహూకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదత్ అలీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

మూల మలుపు వద్ద సూచిక బోర్డుల ఏర్పాటు

గజ్వేల్, డిసెంబర్ 13 : మండల పరిధిలోని కొల్గూర్ గ్రామ శివారు రోడ్డు మూల మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులను శుక్రవారం గజ్వేల్ పోలీసులు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రదేశాల వద్ద రేడియం స్టిక్కర్‌లతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రతి వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రయాణికులు కృషి చేయాని సీఐ సైదా కోరారు.

పేద విద్యార్థికి చేయూత

పల్లవి ఫీజు చెల్లించి రసీదు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, డిసెంబర్ 13 : నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండగా ఉంటున్నారు. పట్టణానికి చెందిన బక్క కనుకరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కూతురు పల్లవి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. పల్లవి ఫీజులు చెల్లించ లేక పాఠశాల మానేసే పరిస్థితికి రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా స్పందించి ఏడాది ఫీజు చెల్లించారు. ఎమ్మెల్యే పల్లా పంపించిన ఫీజును బీఆర్ఎస్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గదరాజు చందు, యువజన నాయకులు జితేందర్‌రెడ్డి, రాళ్లబండి చందు తదితరులు ఉన్నారు.

17న జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు

సిద్దిపేట, డిసెంబర్13 : తెలంగాణ రాష్ట్ర స్థాయి 50వ జూనియర్ కబడ్డీ పోటీలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నాయి. జనగాంలో జరిగే పోటీలకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక కోసం ఈ నెల 17న సిద్దిపేటలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సీ సంతోశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీకాంత్ 95508 47409, సంపత్ 99599 33472, సంప్రదించాలని కోరారు.

పరామర్శ

కోహెడ, డిసెంబర్ 13 : మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుభాష్‌గౌడ్ ఇటీవల దవాఖానలో చికిత్స పొందాడు. శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరితో పాటు నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నేతలు కొల్ల రాంరెడ్డి, చాడ శ్రీనివాస్‌రెడ్డి, గుండ తిరుపతి, వంగర ముకుందరెడ్డి, అట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మెప్మా ఆర్పీల ముందస్తు అరెస్టు

హుస్నాబాద్, డిసెంబర్ 13 : తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మెప్మా ఆర్‌పీలను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎన్నికలకు ముందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల పనిచేసే రిసోర్స్ పర్సన్ల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అనంతరం విస్మరించిందని, ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని ఆర్పీలు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ఆర్పీలు సృజన, గుర్రాల పద్మ, పరకాల పద్మ, జగదీశ్వరి, సంతోషి, లావణ్య, రజిత ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కూలీ ఆత్మహత్య

మిరుదొడ్డి, డిసెంబర్ 13 : ఆర్థిక ఇబ్బందులతో యువ కూ